ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి చందాధరులు

	పోస్టు ద్వారా		పోస్టు ద్వారా
ఒక వెలకు	5-00	[illegible]	[illegible]
మూడు వెలలకు	14-88	16-90	19-00
అర్ధ సంవత్సరానికి	29-76	33-75	38-00
సంవత్సరానికి	59-52	67-00	75-50

వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం ప్ర

INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

112664

సుగుణ మోటార్సు అండ్ పంపులు
ఒకసంవత్సరంగ్యారంటీ * ఫోన్. 74808
SUGUNA
నకిలీలనుచూసి మోసపోకండి
ది సన్ యింజనీరింగు కంపెనీ
138. రాష్ట్రపతిరోడ్డు. సికింద్రాబాదు-3

సంపుటి : 12 సంచిక 223 * సికిందరాబాద్ 18—5—1972 గురువారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

1974 దాకా రాష్ట్ర అభివృద్ధి వ్యయంలో తెలంగాణాకు 37.3 శాతం వాటా

ప్రధాని అధ్యక్షతన సమావేశమైన ఉన్నతాధికార సంఘ నిర్ణయం

సర్వీసుల లీనీకరణలో మిగిలిన కేసులు అక్టోబర్ లోగా పరిష్కరించడానికి ప్రయత్నం

న్యూఢిల్లీ, మే 17 (పి టి ఐ)

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేటాయించే నిధులలో తెలంగాణా వాటా 1971-72 సంవత్సరానికి 37 శాతం ఉండగలదని తెలంగాణా అభివృద్ధి సమీక్షా సంఘం నిర్ణయించినది

ఉన్నతాధికార సమీక్షా సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షత వహించారు

నాలుగవ పంచవర్ష కాలంలోనిమిగిలిన రెండు సంవత్సరాలకు కూడ అభివృద్ధి నిధులు కేటాయించునకు అదే నూతన పద్ధతి పనిచేయగలదని సమావేశంలో తెలియజేసారు

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ అనంతరం పదోన్నతులు ఎదురుచూస్తున్న ఇబ్బందులను గురించి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించేందుకు ఏర్పాటైన కమిటి తుదినివేదిక ఈ సంవత్సరం జూన్ ఆఖరుకల్లా సిద్ధం కాగలదని అ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం మరో రెండు మాసాలలో అనగా 1972 అక్టోబరులో నివేదికను అమలు పరచగలదని ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు సమీక్షా సమావేశానికి చెప్పారు

సర్వీసుల ఎకీకరణ గురించి నివేదికను ఉమ్మడి జాబితాలో చేర్చవలసిన మొత్తం 8789 గజిటెడ్ ఆఫీసరు 17810 మంది నాన్‌గజిటెడ్ ఆఫీసరులో ఇప్పటికి 8829 మంది గజిటెడ్ ఆఫీసరు 16 114 మంది నాన్‌గజిటెడ్ ఆఫీసర ఉమ్మడి సీనియారిటి జాబితా పరిశీలించడం ఇదివరకే పూర్తి అయినదని ముఖ్యమంత్రి తెలియజేసారు

తక్కిన కేసులు కూడా సత్వరంగా పరిష్కారం చేయాలని ప్రధాని ఆదేశించారు

రెండువందల గెజిటెడ్ అధికారుల కేసులు 1600 మంది ఎన్ జి ఓ కేసులు పరిష్కరించాలని ఉన్నాయనీ, వీటిని అక్టోబరులోగా పరిష్కారం చేయడానికి పయత్నిస్తామనీ ముఖ్యమంత్రి చెప్పినట్టు యు ఎన్ ఐ వారి సంస్థ తెలియజేస్తున్నది.

సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి తదితర ఆంధ్ర మంత్రులు సమావేశానంతరం ప్రధానిని సందర్శించారు.

అభివృద్ధి వ్యయంలో తెలంగాణ ప్రాంతానికి 40 శాతం వాటా చందాలని కితం సారి సమావేశంలో కోరినట్టు తెలంగాణ ప్రాంతీయ సంఘ అధ్యక్షుడు శ్రీ కె కాంతారావు సమావేశంలో చెప్పారు

ఉన్నతాధికార సమీక్షా సమావేశం మిటి వివరాలు రూపొందించవలసిఉంది

సమీక్షా సంఘం తదనంతర సమావేశంలో చర్చించిన అన్ని అంశాలపై చర్చలు తీసుకున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు వాటన్నిటిపైన సంతృప్తికరమైన అభివృద్ధి జరిగినదని ఆయన అన్నారు

పంచవర్ష వ్యయం వినియోగం తెలంగాణలో 1971-72 సంవత్సరంలో 99.7 శాతమైతే ఆంధ్ర ప్రాంతంలో 49.8 శాతమని ముఖ్యమంత్రి ఉన్నతాధికార సంఘానికి చెప్పారు

కేంద్ర మంత్రులు శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమద్, శ్రీ జగజీవన్‌రామ్, శ్రీ స్వరణ్ సింగ్, శ్రీ నందిని సత్పథి, శ్రీ కె సి పంత్, శ్రీ రాంనివాస్ మిర్ధా కూడా సమావేశానికి హాజరైనారు

వియత్నామ్ మధ్య మండలంలోని క్వాంగ్ - నాగర్ ప్రాంతంలో యుద్ధ మారణహోమం [illegible] విలపిస్తున్న వారి బాంధవులను చిత్రంలో చూడవచ్చు

జూన్ నుండి విద్యుత్ చార్జీల హెచ్చింపు

హైదరాబాద్, మే 17

గృహోపకరణాలకు వినియోగించుకొనే విద్యుచ్ఛక్తి రేటును పెంచే జూన్ ఒకటో తేదీనుండి పెంచడానికి రాష్ట్ర విద్యుత్ శక్తి బోర్డు నిశ్చయించింది

ఇళ్లలో వాడుకొనే విద్యుచ్ఛక్తికి మొదటి 50 యూనిట్లకు 35 పైసలవంతున తర్వాత 50 యూనిట్లకు 27 పైసలవంతున, నూతన దాటిన తర్వాత యూనిట్లకు 22 పైసల వంతుల చార్జి వసూలు చేస్తారు.

గృహోపకరణాలకు పెంచిన మొత్తంలో విద్యుచ్ఛక్తి వినియోగించుకొనే సందర్భాలలో లోగత కనీస మొత్తంగా వసూలు చేసుకున్న 12 రూపాయలను 14 రూపాయలకు పెంచారు యూనిట్‌కు రెండు పైసలవంతున ఈ రేటును పెంచారు.

ప్రెస్ కమిషన్ అవసరం లేదని ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 17 యు ఎన్ ఐ

పత్రికా పరిషత్ కమిషన్‌ను ఏర్పాటుచేయ [illegible] ప్రభుత్వ నిర్ణయం [illegible] ఏర్పాటుచేయవలసిన అవసరం లేదని సమాచార శాఖ ఉపమంత్రి నిర్ణయించినట్లు నేడు లోక్‌సభలో చెప్పారు

రెండవ ప్రెస్ కమిషన్ ఏర్పాటుచేయాలనే సూచనపై వచ్చిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పైవిధంగా చెప్పారు

5 వ ప్రణాళికపై కేంద్ర మంత్రి వర్గ పరిశీలన

న్యూఢిల్లీ మే 17 (పి టి ఐ)

5 వ ప్రణాళిక విషయంలో అనుసరించవలసిన విధానాన్ని సూచించే నివేదికపై కేంద్ర మంత్రి వర్గం నేడు అనంపూర్తిగా చర్చించినది

ఈ నివేదికలో కొన్ని మార్పులుచేయడం సంతరం కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక కార్యక్రమాలకు అనుగుణంగా పథకాలకు ఉత్పత్తికనీసావసరాలను తీర్చాలన్నా 6 వేల కోటరుంది 7500 కోట్ల వరకు నిధులను సమకూర్చుకోవాలని ప్లానింగ్ కమిషన్ ఈ పథకంలో పూర్తి చేసింది

నూతన పథకాలను ప్రవేశపెట్టేసే సంస్థలపై చర్యలు గ్రహించడానికి మతతత్వాల సందర్భంలో ఇతర న్యాయస్థానాల ఏర్పాటుకు బిల్లు కిల్లు [illegible] మంత్రివర్గం ఆమోదించినది

మిచిగన్, మేరిలాండ్ రాష్ట్రాలలో వాలేస్ పైచేయి

వాషింగ్టన్ మే 17 (యు పి ఐ)

రానున్న అధ్యక్ష ఎన్నికలకు డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిత్వం సాధించే యత్నంలో మిచిగన్, మేరిలాండ్ రాష్ట్రాల రెండింటిలో అలబామా గవర్నర్ జార్జ్ వాలేస్ ఘన విజయం సాధించారు ఇటీవల జరిగిన హత్యాయత్నం ఫలితంగా ఆయన కాళ్ళు పడిపోయినవి ఐనా జాతీయంగా వీరాభిమానుడే కావచ్చు.

నిక్సన్ ప్రతిపాదనకు హనోయ్ నిరాకరణ

టోక్యో మే 17 (ఎ పి)

ఇండోచైనాలో అంతర్జాతీయ పర్యవేక్షణ ఏర్పాటుతో యుద్ధవిరమణ జరుగాలని ప్రెసిడెంట్ నిక్సన్ చేసిన ప్రతిపాదనను ఉత్తర వియత్నామ్ నేడు తోసిపుచ్చింది

వియత్నామ్ సమస్య పారిస్ చర్చలతో వియత్నామ్ అమెరికా మధ్య సమస్యగాకాక అమెరికా దక్షిణ వియత్నామ్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

భుట్టోకు మాస్కో నుండి ప్రత్యేక సందేశం

న్యూఢిల్లీ మే 17 (పి టి ఐ)

సోవియట్ ప్రభుత్వం పంపిన ప్రత్యేక సందేశాన్ని రష్యా రాయబారి పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టోకు క్వెటాలో నేడు అందజేశారు

గత సోమవారం నాడు పాక్ రాయబారిని పిలువనంపి సోవియట్ ప్రధాని కొసిగిన సర్వులు జరిపారు భారత ఉపఖండం పరిస్థితిపై చాలా చర్చించారు

నేషనల్ అవామీపార్టీ నాయకులతో చర్చలకై క్వెట్టాకు భుట్టో రాక

కరాచీ, మే 17 (పి టి ఐ)

తన రాజకీయ సహచరులైన నేషనల్ అవామీపార్టీ రాష్ట్రస్థాయిలో అధికారంలో ఉన్న బలూచిస్తాన్ రాజధాని క్వెట్టాకు భుట్టో నేడు వచ్చారు

అవామీపార్టీ నాయకులతో చర్చలకై నేషనల్ అవామీపార్టీ అధ్యక్షుడుఖాన్ అబ్దుల్ వలీఖాన్ కూడా ఇక్కడికి వచ్చారు ఎల్లుండి చర్చలు జరుగుతాయి

గుప్తధనం అదుపునకై ప్రభుత్వ దృఢసంకల్పం

లోక్‌సభలో చవాన్ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ మే 17 (యు ఎన్ ఐ పి టి ఐ)

గుప్తధనం దుష్ప్రభావాన్ని అదుపులో పెట్టడానికి దృఢ సంకల్పంతో ఎటువంటి చర్యలైనా తీసుకోవడం జరుగుతుందని ఆర్థికమంత్రి శ్రీ వై బి చవాన్ నేడు లోక్‌సభలో వివరించారు

పెట్టుబడులపై పన్నుల ఎగవేతను నిరోధించడం, గుప్తధనం దేశంలో పోటీ ఆర్థిక వ్యవస్థగా వ్యవస్థ రస్తుండడం వంటి సమస్యలు త్యక్ష పరిచిన ఆందోళనతో ఏకీభవిస్తూనే దానిని అరికట్టడానికి పెక్కు చర్యలు అవసరమని శ్రీ చవాన్ అన్నారు

కరెన్సీ ఉపసంహరణకై వలువురు సభ్యులు లేవనెత్తిన సూచనను ప్రస్తావిస్తూ దానిని కూడా అమలుపరచడం కాదు ఏతిరూల కాదు అని ఆయన అన్నారు అయితే అది అమలు పరచుకొంటే ఎప్పుడు ఎలా అమలు జరపాలన్నది యోచించాలని ఆయన అన్నారు

దేశంలో గుప్తధనం అపారంగా ఉన్నదనీ అది కేవలం ఒక్క గుట్టుగా దాచుకొన్నది కాదనీఅది చలామణిలో ఉన్నదనీ అందుకేఅది ప్రమాదకరమనీ ఆయన అన్నారు

ఈ విషయంలో చర్యలగురించి సభ్యుల అభిప్రాయాలు ఆర్థిక శాస్త్రవేత్తల సలహాలు సేకరించగలమనీ, జూన్‌లో ఒక గోష్ఠి ఏర్పాటు చేయగలమని ఆర్థికమంత్రి తెలిపారు

పట్టు ఆస్తులపై కేంద్రం శాసనం చేసేందుకు కొన్ని రాష్ట్రాల సమ్మతి

రాజ్యసభలో మంత్రి గుప్తాల్ ప్రకటన

న్యూఢిల్లీ మే 17 (పి టి ఐ)

పట్టణ ప్రాంతాలలోని ఆస్తులపై పరిమితి విధి పునకు సంబంధించి పార్లమెంటుకు శాసనం చేసే అధికారం కల్పించవలసినదనే కేంద్ర సూచనకు కొన్ని రాష్ట్రాలే అంగీకరించాయని మంత్రి గుప్తాల్ నేడు రాజ్యసభలో చెప్పారు

ఆ శాసనం కేంద్రమే చేయాలని సూచిస్తూ హరియానా, హిమాచల్ ప్రదేశ్ మహారాష్ట్ర పశ్చిమ బెంగాల్, ఆంధ్ర ప్రదేశ్, పంజాబ్ విధాన సభలు తీర్మానాలు ఆమోదించాయని ఆయన చెప్పారు

'ఉడికినా ఉడక్కపోయినా సభ్యులకు వడ్డించవలసిందే'

న్యూఢిల్లీ, మే 17 (యు. ఎన్. ఐ.)

"అన్నం ఉడికినా ఉడక్కపోయినా అది సభ్యులకు వడ్డించవలసిందే" అని లోక్‌సభ స్పీకర్ శ్రీ జి ఎస్ ధిల్లాన్ నేడు అభిప్రాయం వ్యక్తపరచారు

నేటి లోక్‌సభ సమావేశం ఎజెండాను నిర్ణీత సమయానికి సభ్యులకు అందజేసి ఉండవలసిందన్న విషయంలో విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ప్రకటనకు స్పందించినా స్పీకర్ పైవిధంగా వ్యాఖ్యానించారు.

కాశ్మీర్‌లో ఐక్యరాజ్యసమితి పరిశీలకులతో భారతదేశం సహకరించడం లేదని సమితి కార్యదర్శి తెలిసిన విమర్శపై సభ్యులు సావధాన తీర్మానం తెచ్చారు.

దాన్ని సమాధానం చెప్పడానికి కావలసినసమాచారం ఆలస్యంగా అందినదని మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు దానివల్ల చర్చ పొరపాటు జరగకుండా కావడానికి 15 నిముషాలు ఆలస్యమైనది

ఉదయం 9గంటలలోగా అందిన సమాచారం ప్రాతివదికపైననే మంత్రి సమాధానం చెప్పి ఉండవలసిందని స్పీకర్ అన్నారు

దానిపై కొంతసేపు చర్చ జరిపించింది. చర్చ సభ్యులు అభ్యంతరకర వ్యాఖ్యలను రికార్డునుండి తొలగించాలని అధికారపక్ష సభ్యులొకరుకోరగా, అట్టి వ్యాఖ్యలు చేసిన సభ్యుని వివేకానికిది నిదర్శనమనీ తనకేమీ అభ్యంతరం లేదని శ్రీ స్వరణ్ సింగ్ చలోక్తి విసిరారు

మాస్కోతో సంధికి బాన్ పార్లమెంట్ ధృవీకరణ

బాన్, మే 17 (ఎ పి)

రష్యా, పోలాండ్ ప్రభుత్వాలతో సత్సంబంధాలకై, ఉద్రిక్తత సడలింపునకై విలీ బాండ్ ప్రభుత్వం కుదుర్చుకొన్న ఒప్పందాలను పశ్చిమజర్మనీ పార్లమెంటు దిగువసభపేడు ధృవీకరించింది అయితే పార్లమెంటు ఎగువ అభ్యంతరంచెప్పే అధికారం లేకుండా రేపేంతటి మెజారిటి మాత్రం అరిచలేదు

'కాశ్మీర్‌లో సమితి సైనిక పరిశీలకుల అవసరం లేదు'

ఇక నిర్ణయం గైకొనవలసిన బాధ్యత ప్రధాన కార్యదర్శిదని లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ మే 17 పి టి ఐ యు ఎన్ ఐ

యుద్ధ విరమణ రేఖకు సంబంధించి భారత పాకిస్తాన్ మధ్య కొత్తగా ఒప్పందమేమీ కుదరనందున కాశ్మీర్‌లో ఐక్యరాజ్యసమితి సైనిక పరిశీలకులు నిర్వహించవలసినదేమీ లేదని విదేశాంగమంత్రి స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు

ఆ పరిశీలకులు ఇక ఏమి చేయాలనే విషయాన్ని నిర్ణయించవలసినది ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శేనని ఆయన చెప్పారు

అయితే పరిశీలకులను ఉపసంహరించుకోవలసినదిగా సమితిని కోరాలనే సూచనను ఆయన తోసిపుచ్చారు

భారత పాకిస్తాన్ శిఖరాగ్ర చర్చలు త్వరలో జరగనున్న దృష్ట్యా ఆ చర్చలు పరిశీలకుడా విఘ్నకు సున్నితాంశాలు సాధనకూ అనువైన వాతావరణాన్ని కల్పించే నిమిత్తం కాల్పుల విరమణను పూర్తిగా పాటించగలరని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు

కాశ్మీర్‌లో సమితి పరిశీలకులు ఇంకా కొనసాగవలసినే తమ పాత్ర నిర్వహించవలసి ఉన్నదని ప్రధానకార్యదర్శి తనవివేదికలో పేర్కొంటూ అభిప్రాయాన్ని గురించి వివరించిన అభిప్రాయాన్ని గురించి వివరించినా యుద్ధ విరమణ రేఖకు సంబంధించి ఇప్పుడు వేరే ఒప్పందం లేదనే విషయాన్ని గమనించామని స్వరణ్ సింగ్ అన్నారు

1949లో కరాచీలో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం అస్పష్ట కాల్పుల విరమణను పర్యవేక్షించడానికి సమితి పరిశీలక బృందాన్ని ఏర్పాటు చేసారు గత డిసెంబరులో ఆ యుద్ధ విరమణ రేఖ వెనిపోయి పాకిస్తాన్ ఉల్లంఘించినది. ఇప్పుడు ఆ యుద్ధవిరమణ రేఖ వెనిపోయి ఆ యుద్ధంతో కాల్పులవిరమణ రేఖ మారినది దానికి సంబంధించి వేరే ఒప్పందం కుదరలేదు ఈ విషయాన్ని సమితి పరిశీలక బృందనాయకునికి సమితి అధికారులకూ కూడా చెప్పామని శ్రీ స్వరణ్ సింగ్ వివరించారు

కొంత యుద్ధవిరమణ రేఖకు దారితీసిన గత డిసెంబర్ యుద్ధం వల్ల ఉత్పన్నమైన సమస్యలను మళ్లీ చర్చించడంద్వారా పరిష్కరించుకోవాలనేది పరిశీలకులేనని ఆయన చెప్పారు

కాల్పుల విరమణ ఉల్లంఘనలకు

(మిగతా 2వ పేజీలో)

కాన్‌స్టమ్‌పై వియత్నాంగ శతఘ్ని దాడి

ఆయుధాగారం, చమురు నిల్వలు దగ్ధం

సైగాన్, మే 17 (ఎ పి)

దక్షిణ వియత్నామ్ మధ్య మండలంలోని కాన్‌స్టమ్‌పద్ద అమెరికా సైనిక సావరంలోని ఒక కీలకమైన విమానాన్ని అగ్నిదాడి నిల్వలను, చమురు గిడ్డంగిని శతఘ్ని కాల్పులద్వారా వియత్నాంగ్ బలాలు నేడు దగ్ధంచేసినవి

అగ్ని జ్వాలలు ఆకాశమంటేటట్టుగా

(మిగతా 2వ పేజీలో)

ఒరిస్సా ప్రభుత్వంలో మార్పు తథ్యం

భువనేశ్వర్ మే 17 (యు. ఎన్ ఐ)

ముఖ్యమంత్రి శ్రీ విశ్వనాథదాస్ తమ పదవీ పరిత్యాగ నిర్ణయాన్ని గవర్నర్ శ్రీ బి డి జత్తీ సింగ్‌కు ఆదివారం తెలియజేశారు ఒరిస్సాలో రాజకీయ పరిస్థితి ఏర్పడింది

"ఐక్య సంఘటనలోని ఇతర మంత్రులతో నేను అనుకొన్న పద్ధతిలో నెగ్గుకు రాలేక పోతున్నాను గనుక పదవి నుండి తప్పుకోడానికి నిశ్చయించాను" అని గవర్నర్‌కు తెలుపుకున్న అనంతరం శ్రీవిశ్వనాథ్ దాస్ పత్రికా విలేకరులకు చెప్పారు

"నేను ఏరోజున రాజీనామా చేయవచ్చు" అని కూడా ఆయన అన్నారు

ఢిల్లీ పర్యటనను మధ్యలో ముగించుకుని గవర్నర్ శ్రీ జోగేందర్ సింగ్ నేడు ఉదయం ఇక్కడికి తిరిగి వచ్చారు ముఖ్యమంత్రి పదవి నుండి విరమించడానికి అనుమతించవలసిందిగా ఐక్యసంఘటనను కోరినట్టు రెండు రోజుల కితం శ్రీ విశ్వనాథదేసిన పత్రికనదృష్ట్యా గవర్నర్ ఢిల్లీ నుండి మధ్యలో తిరిగి వచ్చారు

శ్రీ దాస్ తాను ఈ రోజుమట్టకు పదవి నుండి తప్పుకోవడం లేదని చెప్పినప్పటికీ వారాంతం తెలియచేస్తున్నది

పదమూడున్నర వేలుగా పనుత పంతంవం అధికారంలో ఉన్నది స్వతంత్ర ఉత్కళ కాంగ్రెస్, జార్ఖండ్ పార్టీలు ఈ పరిస్థితిలో ఉన్నాయి

శ్రీ దాస్ నేడు రెండుసార్లు గవర్నరును కలుసుకున్నారు రెండవసారి గవర్నర్‌తో మాటాడిన తర్వాత స్వయంప్రతిపత్తిగల బరంపురం నిక్ జిల్లేరి వెళ్లారు

మంత్రివర్గం కలిగిన వివిధ రాజకీయ పక్షాల లెజిస్లేటర్ పార్టీల సంయుక్త సమావేశం 26వ తేదీన జరగవలసిఉంది ఈ తేదీలోగా రాజీనామా చేసారా అన్న ప్రశ్నకు శ్రీ దాస్ సూటిగా సమాధానం చెప్పలేదు

ఉత్కళ కాంగ్రెస్ నాయకుడు శ్రీ బిజు పట్నాయక్ ముఖ్యమంత్రి కలకత్తా రాకు తర్వాత ఐక్య సంఘటన మంత్రులతో శ్రీ పట్నాయక్ మంతనాలు సాగించారు

సగరంలో ఉప్పొంగి

హైదరాబాద్ మే 17

గరిష్ఠ ఉష్ణోగ్రత 35 సెం. డి

కనిష్ఠ ఉష్ణోగ్రత 25 సెం. డి

విధానపరిషత్తు కొత్త సభ్యుని ప్రమాణ స్వీకారం

హైదరాబాద్, మే 17 (పి టి ఐ)

కౌన్సిల్ సెక్రటరీ వట్టిపల్లి దుల నియోజకవర్గం నుండి విధానపరిషత్తుకు ఎన్నికైన శ్రీ కె కృష్ణమోహన్ నేడు పరిషత్తు అధ్యక్షుడు శ్రీ తోట రామస్వామి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు

విజయవాడ తదితర ఆంధ్ర పట్టణాలలో బంగారానికి విపరీతమైన గిరాకీ

విజయవాడ, మే 17 (పి. టి ఐ)

విజయవాడలోను, ఆంధ్ర రాష్ట్రంలో ఇతర పట్టణాలలోను బంగారానికి ఇటీవల కొన్ని రోజులుగా విపరీతమైన గిరాకీ ఏర్పడింది

పెళ్ళి కాలం గనుక బంగారం కొనుగోలు మామూలుగా ఎక్కువే ఉంటుంది కాని ఈ సారి మాత్రం ఇది వరకెన్నడూ లేనంత ఎక్కువ పరిమాణంలో బంగారం కొనుగోలు జరుగుతున్నది రానున్న దూర సంస్కరణల దృష్ట్యా ఆస్తిమితి పరిస్థితి ఏర్పడడంతో ఇంత వరకు కూడిబెట్టిన డబ్బును బంగారంగా మార్చుకోవడానికి పూస్వాములు ఎగబడి బంగారం కొంటున్నారు

ఒక స్వర్ణకారుడు చెప్పినదానినిబట్టి ఇటీవలి మార్కెట్లో రోజుకు రెండు వేల తులాల బంగారం దిగుమతి జరుగుతున్నది గిరాకీ పెరుగడంతో తులం ధర 275 రూపాయలు పలుకుతున్నది అంటే మధ్యాన్ని లో కొనాయి మార్కెట్ కంటే 60 రూపాయల అధిక మన్నిమాట ఇదే పరిస్థితి కొనసాగితే తులం బంగారం 300 రూపాయలు కాబట్టు

పంచాంగం

గురువారం, మే 18

శ్రీ శ్రీ శ్రీ నందనామ సంవత్సర వైశాఖ మాస శుక్ల పక్షి పాడ్యమి సూర్యోదయం గం 6-32 నిం వరకు తదుపరి పంచమి పూర్వమి సాయంత్రం గం 7-28 నిం వరకు తర్వాత ఆశ్లేష నక్షత్రం లేదు

దినమంతయూ సర్వ సాధారణముగా అశుభము

ఉదయము కీకారంగ సంబంధ వివరములు, ప్రయాణములు ఉద్యోగ ప్రయత్నములు స్త్రీకుశలేవనూ, వ్యాపార సంబంధ వివరములు గృహ వసతి యందు సూర్యుడు శుభము కాదు

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములు గృహములు భూములు కొనుగోలు చేయుటకు ప్రయాణములు, ఉద్యోగ ప్రయత్నములు స్త్రీకుశలేవనూ బహిరంగ సభలు. శుభము కాదు

వ్యాపార రంగం:- నిండి ఉంగారములు, పాకులు. పెద్దుదర తగ్గును మూనెలు మూకి గింజలు, ప్రతి ఉపవాసాలు, యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గురువారం, 18 మే 1972

సాంఘిక న్యాయం, సామ్యవాద, సూత్రాలు

భూకమతాలకు పరిమితి విధించడంలో రాజకీయావసరాలనేకాక, ఆర్థికవరంగా వ్యవసాయదారు లెదుర్కొనే యిక్కట్లను సైతం జాగ్రత్తగా పరిశీలించాలని లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ తివారీగారు హెచ్చరించారు:- తిరుగులేని కొన్ని యథార్థ పరిస్థితులను ఉదాహరణలుగా పేర్కొని సభలోని గౌరవనీయ సభ్యులను సూటిగా కొన్ని ప్రశ్నలు వేశారు:- "పరకట్నాలను శాసనంద్వారా నిషేధించాము:- అలే కట్నాలు యివ్వకుండా తీసుకోకుండా తమ సంతానంలో వారికి వివాహాలు చేసిన సభ్యుడు యీ సభలోనే ఎవరైనా ఉన్నారా?"

కాబినెట్ మంత్రి ప్రశ్న అడిగారు శ్రీ తివారీ:- కమతాల పరిమితికీ, కట్నాలకూ, సంబంధం ఏమిటి:- సందర్భోచితంగానే మాట్లాడారాయన:- కొంత వయస్సువచ్చి కుటుంబభారం పెరిగిన రైతులకు సంసారంలో ఎన్నో తప్పనిసరి ఖర్చులుంటాయి:- పిల్లల్ని పెంచి పెద్దచెయ్యాలి:- వాళ్ళ చదువు సంధ్యలూ. రోగాలు నుండులూ, చూసుకోవాలి:- పెళ్ళిళ్ళు చెయ్యాలి:- కమతాల్ని 10 నుండి 18 ఎకరాలకు పరిమితం చేస్తే, అంతగా స్తోమత లేని రైతులగతి ఏంగాను:" అన్నారు

శ్రీ తివారీగారు యథార్థమైన సాధకబాధకాల గురించి మాటాడారు:- యీ మధ్యనే మన రాష్ట్రంలో విశాలపట్నం జిల్లాలో ఏర్పడిన విచిత్ర పరిస్థితులు పత్రికలు వెల్లడించాయి:- భూముల అన్యాక్రాంతాన్ని నిషేధిస్తూ జారీచేసిన ఆర్డినెన్సు మూలాన ఆ జిల్లాలో వ్యవసాయదారుల కుటుంబాలలో చాలా వివాహాలు బాయిదా పడ్డాయట

కట్నం కానుకలు మాటాడుకున్నారు:- ముహూర్తాలు విడ్డ ఉండుకున్నారు:- బట్టలుకుగాను ఒక్క సంసారాల వాళ్ళు పొలం మీద రుణం తెచ్చుకుంటారు:- లేదా ఒకటో రెండో ఎకరాలు తెగ నమ్ముకుంటారు:- అనలే భూముల క్రయవిక్రయాలంటే జనం భయపడుతున్నారు:- కొనేవారు ముందుకు రావడంలేదు:- ఇంతలో ఆర్డినెన్సు వచ్చింది:- దెబ్బతో సమ సమూ స్తంభించింది:- ఆడ్వాన్సుల యిచ్చిపుచ్చుకోవడాలూ, క్రయదీటీల రాతకోతలూ, పూర్తి అయిన సందర్భాలలోకూడా అందరూ వెనక్కు జారుకున్నారు:- పెళ్ళిళ్ళు ఆగిపోయాయి.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో నగదు సేకరణ అవకాశాలు పట్టణాలలోవలె బహుళంగా ఉండవని మన నాయకులకు పూర్తిగా తెలుసును.

శ్రీ తివారీగారు పార్టీ క్రమశిక్షణ పేరిట చిలకపలుకులు పల్లించలేదు:- అలాగని ఆయన భూస్వామ్య సంస్కరణలకు వ్యతిరేకులుకారు:- పరిమితులు విధించి తీరాలి:- బిన్నాభిప్రాయానికి తావులేదు:- ఎంచేతంటే, తక్కిన రకాల సంపదలకూ, భూముల తావులో అనికీ, బ్రహ్మాండమైన వ్యత్యాసం ఉంది:- దేశంలో సేద్య యోగ్యమైన భూమి పరిమితమైనది - ఒక దశదాటాక, అది పెరగదు, తరగదు:- సాగదీసి ఎక్కువ చెయ్యడం మానవసాధ్యం కాదు:- వ్యవసాయంమీద ఆధారపడేవారి సంఖ్య బహుళం:- అత్యధికభాగం భూమి భారీ భూస్వాముల స్వాధీనంలో ఉంటే. లక్షలాది. కోటాది అర్హులగతి ఏంగాను:- నిజానికి వ్యవసాయ భూములన్నింటినీ జాతీయ సంపదగా పరిగణించాలి.

అంటేత, సాంఘిక న్యాయాన్ని చేకూర్చే విధంగా, భూస్వామ్యాన్ని నవరించి విలైనంత మందికి— అనగా వ్యవసాయం చేసుకునే వారికి—పంచడం అవసరం:- త్వరగా జరగవలసిన సంస్కరణ

తివారీగారు అంతవరకూ అంగీకరిస్తున్నారు:- బాగే, సాంఘిక న్యాయానికి కొలమానాలు ఎలా నిర్ణయించాలి:- పదినుండి పద్దెనిమిది ఎకరాలు మించి ఎవరికీ భూములు ఉండరాదనడం న్యాయమేనా:- ఒక కుటుంబం యిబ్బందిపడకుండా జీవించడానికి చాలునా:- తక్కిన రకాల సంపదలున్నవారు కోట్లూ, లక్షలూ హాయిగా అనుభవిస్తూంటే, మధ్యతరగతి వ్యవసాయదారుల్ని సామ్యవాద మహాయజ్ఞంలో బలివశువుల్ని చేయడం దేనికని తివారీగారి ప్రశ్న:- సమస్యను ఇంకొంచెం న్యాయంగా పరిశీలించి, పరిమితి విధించాలన్నారు.

—చివరి ముక్కాయింపు ఘాటుల్ని యాటబాటబుపలే విసిరారు:- "లక్ష రూపాయిలు ఖరీదు చేసే సొంత మోటారుకారులో పార్లమెంటు భవనానికి వచ్చే మాన్య సభ్యులుకూడా సోషలిజాన్ని ప్రబోధిస్తున్నారు." అన్నారు శ్రీ తివారీ.

ఆయన విమర్శను తృణీకరించడం ఎలా?

రాజకీయ పరమైన ప్రలోభాలు మినహా, పాలకులకు స్పష్టమైన ఆలోచనున్నాయా? వారి ధ్యేయాలేమిటి:- సామ్యవాదం అనగానే సరిగాదు:- దాని స్వరూపాన్ని వివరించాలి:- దేశంలోని కోటీశ్వరులనూ కుబేరులను తలదన్నిన ధనికస్వాములనూ, విడిచిపెట్టి కేవలం వ్యవసాయ భూములను స్వల్పంగానైనా అర్యాటం చేస్తే సోషలిజమ్ వస్తుందా? పరిపాలకులూ. ప్రభుత్వయంత్రాంగంలోని ఉద్యోగులూ, అధికారులూ, శాసన సభ్యులూ, పార్లమెంటు సభ్యులూ-వారికున్న ప్రత్యేకసదుపాయాలూ, హక్కులూ, యిన్నీ అన్నీ కావు:- వైద్యసదుపాయాలనుండి రేలు, విమానప్రయాణాల వరకూ అన్నీ ఉచితం: తప్పితే ప్రయారిటీ: గృహనిర్మాణ వసతులన్నీ వారి స్వంతం:- ప్రభుత్వోద్యోగుల అవసరాలన్నీ తీరాక ప్రలుపేటు వ్యక్తుల సంగతి ఆలోచిస్తారు;- సామాన్యులైన అనధికార వ్యక్తులకు బాధ్యతలు మినహా, హక్కులనేవి లేవు;- అన్నీ తలక్రిందుల విలువలు.

ఒక్క వ్యవసాయరంగాన్నే రాపాడిస్తే, గ్రామీణులలో అసంతృప్తి పెరుగుతుందని గ్రహించిన పాలకులు, పట్టణ ఆస్తులను సైతం పరిమితం చేస్తామంటున్నారు:- వెంటనే ధనికస్వాములు హాహాకారాలు ప్రారంభించారు;- యీమధ్య అధికారపార్టీ నాయకులందరూ ఢిల్లీలోసమావేశమై "పట్టణ ఆస్తుల పరిమితి" సమస్యను పరిశీలించి ఎటూతోచక మామూలు టిట్కా ప్రయోగించారు;- అనగా ఒక కమిటివేశారు:- చాలా యిబ్బందులున్నాయట;- జాగ్రత్తగా ఆలోచించాలట. పట్టణ ఆస్తులంటే కేవలం స్థిరాస్తులు:- కంపెనీ షేరూ, గవర్నమెంటు సెక్యూరిటీలూ, కర్మాగారాల వాటాలూ, బ్యాంకులో నగదూ. బంగారం. వజ్రవైడూర్యాలూ. వాహనాలూ.- అవేవీకావు;- నిజానికి స్థిరాస్తిరూపంలో ఉండేసంపద ధనికస్వాములకు తక్కువుంటుంది;- ఒక కోటీశ్వరుడికి పదిలక్షలు ఖరీదుచేసే మహాభవంతి ఉండదే, అంతకు పదిరెట్లు ఆస్తి వేరేరూపంలో ఉంటుంది;- బిరా కుటుంబానికి 200 కంపెనీలున్నాయి;- వారి మొత్తం ఆస్తికి, నగరాలలో పట్టణాలలో వ్యక్తిగతంగా ఉన్న స్థిరాస్తికీ, హస్తిమశకాంతర వ్యత్యాసం ఉంటుంది;- ఇది బిర్లా కుటుంబాన్ని విమర్శించడంకాదు;- కేవలం ఒక ఉదాహరణ, అంతే;- దేశంలో లక్షల సంఖ్యలో కోటీశ్వరులున్నారు;- బాగే, ఆదాయపన్ను శాఖవారి పుస్తకాల్లో వారి పేర్లు కనబడవు;- సాలీనా 1400 కోట రూపాయల చీకటిధనం బాక్ మార్కెట్‌లోకివచ్చి చేరుతూంటే, అంత ధనాన్ని తిప్పుతున్నదెవరు?

సోషలిజమ్ సంగతి అటుంచుదాము, ఓంప్రథమం సాంఘిక న్యాయం చేకూరాలంటే, నిరంతరం ఉత్పత్తి అవుతున్న సంపదను సక్రమంగా న్యాయంగా అందరూ కలసి అనుభవించే విధానాలు అమలు జరగాలి:- ఎక్కడికక్కడ ప్రత్యేక వర్గాలను సృష్టిస్తూ. హక్కులూ, సదుపాయాలూ, ఎర్పరస్తూ, గ్రామాల్లో పొలాలకూ, నగరాలలో నివేశనస్థలాలకూ పరిమితివిధిస్తే చాలు సాంఘిక న్యాయమూ సోషలిజమూ బాటంతటఅవే మొలుచుకొస్తాయని ప్రచారం చేయడం రాజకీయ వంచనా శిల్పం.

పాక్ యుద్ధ నేరస్థులపై న్యాయ విచారణకు సన్నాహం

ఢాకా మే 17 (వి టి ఐ)

పాక్ యుద్ధఖైదీలలో నేరస్థులుగా ఆరోపణలున్న ఎనిమిది వందల మందితోసహా మొత్తం 12వందల మందిలో అత్యధికులగాం నేరస్థులపై బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రత్యేక దర్యాప్తుదళం కొనసాగించిన దర్యాప్తులు పూర్తి అయినట్లు వేరొక్కడ తెలియవచ్చింది

ఇదిలాఉండగా యుద్ధ నేరస్థులను గూర్చిన కేసులను విచారణ చేయటానికై ముగురుగాని ఇద్దరుగాని న్యాయమూర్తులతో స్పెషల్ ట్రిబ్యునల్ ఏర్పాటుకై ఆర్డినెన్స్ ము పొయిదా త్వరగా పూర్తిఅవుతున్నదని కూడా తెలియవచ్చింది.

యుద్ధనేరస్థులపై విచారణ జరిపే తేదీ ఇంకా నిర్ణయంకాలేదుకాని వ్యాయవిచారణ జరిపేకాలంలో వారిని బందీగా ఉంచటానికి కంటోన్మెంట్ ప్రాంతంలో ఒక స్థలాన్ని కేటాయించటానికై ప్రయత్నాలు పొగుతున్నాయి

పాకిస్తాన్‌లోని బెంగాలీల పునరావాసం కోసం సోవియట్ యత్నాలు

న్యూఢిల్లీ మే 17 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్‌కు సోవియట్ రాయబారి ఎన్ కొపోవ్ నిన్న ఢాకాలో ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్‌ను కలుసుకున్నారని బంగ్లాదేశ్ రేడియో ప్రకటించినది

ముజిబ్‌తో గంటసేపు సంభాషించిన అనంతరం ఆయన పత్రికా విలేకరులతో మాటాడుతూ పాకిస్తాన్‌లో ఉండిపోయిన బెంగాలీల పునరావాసం కోసం సోవియట్ యూనియన్ సాగిస్తున్న ప్రయత్నాలను గురించి తెలియజేయడమే తమ ఈ సమావేశం ఉద్దేశమన్నారు

ఉపఖండంలో వ్యవహారాల సుస్థిరత గురించికూడా వారు మాటాడినట్లు బంగ్లాదేశ్ రేడియో తెలియజేసింది

నిజామాబాద్ జిల్లాలో ఓటరుల తప్పనిసరికై ఏడు లక్షల మంజూరీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నిజామాబాద్ మే 17

నిజామాబాద్ జిలాలో నిబంధనలు తీర్చడానికి కొత్తగా బావుల తవ్వకం పాత బావులను లోతుచేయడం మరింత లోతు చేయడం మొదలగు చర్యలకై ప్రభుత్వం ఏడు లక్షల రూపాయలు మంజూరు చేసిందని జిలా కలెక్టర్ శ్రీ సరోయా పత్రికా విలేకరులకు తెలియజేసారు

బావులు తవ్వవలసిన స్థలాన్ని పాత బావులను ఎంపికచేసే తవ్వకం కార్యక్రమం కొనసాగిందనీ ప్రతి తాలూకాలోనూ ఇంజనీరు. బి డి వో అనే నెం.టి ఇంజనీరు ఈ మధ్యనే స్థలాన్ని కమిటీలను నియమించినట్లు శ్రీ సరోయా తెలియజేసారు

కరువు పరిస్థితుల నివారణకై జిలాలో పొగుతున్న కార్యక్రమాలను గురించి ఆయన వివరిస్తూ ఈ కార్యక్రమానికై ప్రభుత్వం సమకూర్చిన కోట రూపాలలో 80 లక్షల రూపాయలు వినియోగం పోగా మిగతా మొత్తాన్ని అభివృద్ధి కార్యక్రమాలకోసం జిలావరిపరిధి పనికి పర్క్స్ అవసరాల రోడ్డుశాఖ పబ్లిక్ వర్క్స్ ఇరిగేషన్ శాఖకు అప్పగించినట్లు ఆయన చెప్పారు

దొడ్డుబియ్యం కోటా

జిలాలో ఆహార పరిస్థితి మొత్తంమీద బాగానే ఉన్నదని ఆయన చెప్పారు

దొడ్డుబియ్యం కోటా 18 మండలాలు టన్నులనుండి మూడు మండలాలకు తగ్గించినదని తిరిగి పెంచడానికి ప్రయత్నిస్తున్నామనీ ఆయన అన్నారు. పక్కగానం పరిస్థితి సంతృప్తికరంగానే ఉన్నదని కూడా ఆయన చెప్పారు

పాంపిక సంక్షేమ పథకాలకు ఈ సంవత్సరం చాలా పెద్ద మొత్తం ఖర్చు చేసామని ఆయన వర్గాల వారికోసం నివాసార గృహనిర్మాణ పథకంకింద మూడువందల ఇళ్ళు నిర్మిస్తున్నామనీ అగస్టు నెలలోగా ఈ ఇళ్ళ నిర్మాణం పూర్తవుతుందనీ హరిజనులకోసం, వెనుకబడిన కులాలవారికోసం నివేశన స్థలాల సేకరణకై ఇంతవరకు ఐదు లక్షల ఖర్చు చేసినట్లు ఆయన చెప్పారు

కాశ్మీర్‌లో సమితి పరిశీలకులు

(వి పి తివారీ)

ఐక్యరాజ్యసమితి నివేదికకు సంబంధించి ఉన్నట్టు కనిపిస్తున్నదని, కాశ్మీర్ వివాదంలో సమితి పాత్రపైనదనీ కాబట్టి సమితి పరిశీలకులు ఉపఖండంలకు అభ్యర్థించడానే సూచనను విస్తారిస్తూ, సమితి కార్యాలయము. కార్యదర్శి గుర్తించి అభిప్రాయపడ్డ కనిపిస్తున్నదనీ. వారు భారతదేశంలో నిర్ణయాలను పాటించే వారే పని స్వరణ్ సింగ్ చెప్పారు

ఒక్క కాశ్మీర్ వివాదంలోనే కాక పలు ఇతర సందర్భాలలోకూడా సమితి పాత్రపై సదనీ అయితే దానికి బాధ్యత ప్రదాన కార్యదర్శిదేనని సమితిసంస్థలలోని దేశాలదేనని ఆయన చెప్పారు

కాబట్టి ఈ విషయంలో సమితికార్యాలయాన్నిదాని, ప్రధాన కార్యదర్శిని కాని నిందించడం ఉచితంకాదని ఆయన చెప్పారు. ప్రధానకార్యదర్శి నిర్వేదికను పరిశీలిస్తే అదిపరిధిలో ఉన్నట్టు కనుపించగలదు కాబట్టి అనవసరంగా మన వెంబడి గురించి అపోహలు కలిగించడానికి దారితీసే నిర్ణయాలకు రావలదనీ శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు

పార్లమెంట్ సభ్యునిపై దౌర్జన్యం వివరాలు రాజ్యసభలో ప్రకటన

న్యూఢిల్లీ మే 17 (యు ఎన్ ఐ)

నిన్న ఇక్కడ జరిగిన గొడవలో ఒక పార్లమెంటు సభ్యునిపై అసభ్యత సభ్యులది దౌర్జన్యానికి సంబంధించిన సమాచారాలను ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడు రాజ్యసభకు సమర్పించారు

ఈ సంఘటనలోకి ఒక పార్లమెంటు సభ్యుడు దౌర్జన్యానికి గురియైనారు కాబట్టి పూర్తి వివరాలను సభకు సమర్పించాలని తీర్మానిస్తు సభ్యుడు శ్రీ భూపేశ్ గుప్త నిర్ణయించారు సభ్యుడు శ్రీ కేశవ్ మిశ్రా ఆర్థనను పునస్కరించుకొని మంత్రి ఈ ప్రకటన చేశారు.

లొంగిన ఒందిపోటు కుటుంబాలకు రక్షణ

మధ్య పదేళ్ చర్యలు గైకొన్నట్టు కేంద్ర మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 17 (యు ఎన్ ఐ)

మధ్య పదేళ్‌లో ఇటీవల లొంగిపోయిన ఒందిపోటుల కుటుంబాల రక్షణకు ప్రత్యేక చర్యలు గైకొంటున్నట్టు హోమ్ శాఖ ఉపమంత్రి మొహిసిన్ నేడు లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు

లొంగిపోయిన ఒందిపోటులు పోలీస్ నిర్బంధంలోనే ఉన్నారు కనుక వేరే పోలీసు రక్షణ ఏర్పాటు ప్రశ్న ఉత్పన్నం కాదనీ, నా యభిప్రాయంలో విచారణ జరిగే వరకూ దీనిలో మార్పు ఉండదనీ ఆయన చెప్పారు

తేలూకు తోటల కార్మికులు 71 మంది అరెస్టు

కొయంబత్తూర్, మే 17 (యు ఎన్ ఐ)

పెండిరిపట్టా గల తేయాకు తోటల గేట్లవద్ద పికెటింగ్ చేసిన 71 మంది కార్మికులను పోలీసులు నేడు అరెస్టు చేశారు

వేతనాలు పెంచాలని లోనికి వెళ్లకూడదని కోరుతూ తేయాకు తోటల 15 వేల మంది కార్మికులు ఈ నెల 11 తేదీనుండి సమ్మెచేస్తున్నారు

తక్కువపడ్డి రేటుపై గిరిజనులకు రుణ సదుపాయానికి యోచన

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు ప్రతిపాదన పరిశీలనలో ఉన్నట్టు మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ మే 17 (వి టి ఐ)

తక్కువ వడ్డీ రేటుపై హరిజనులకు రుణ సౌకర్యం కల్పించే నిమిత్తం ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్టు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి ఎమ్ వి కృష్ణారావు వెల్లడించారు

గిరిజనులకు ఆర్థిక సహాయం అందజేసే నిమిత్తం శ్రీ కాకుళం జిలాలో ఏర్పాటు చేసిన కార్పొరేషన్ పద్ధతిలోనే ఆ కార్పొరేషన్‌ను కూడా ఏర్పాటు చేయగలమని నేడు ఇక్కడ ఒక సమావేశంలో మాటాడుతూ చెప్పారు. సమాజంలో గిరిజనులకు ఆర్థికసహాయం అందించేయడంలో ఆ కార్పొరేషన్ సంతృప్తికరంగా పని చేస్తున్నదని ఆయన చెప్పారు

హరిజన కుటుంబాలకు ఉచితంగా ఇళ్ల స్థలాలకుపట్టాలు ఇచ్చిన సందర్భంలో ఆయన పై విధంగా తెలిపారు.

కార్పొరేషన్ అందజేసే సౌకర్యాలను ఉపయోగించుకొని హరిజనులు కష్టుకష్టుకొని పొలాలు సాగుచేసుకొన గలరని మంత్రి ఆశాభావం ప్రకటించారు.

గోడెమురహరికి రేపు నగరంలో సన్మానం

హైదరాబాద్, మే 17

రాజ్యసభ డిప్యూటి చైర్మన్ శ్రీ గోడె మురహరికి 19వ తేదీ శుక్రవారం సాయంత్రం 6-30 గంటలకు ఆంధ్ర సారస్వత పరిషత్ హాలులో రాష్ట్ర విధాన పరిషత్ చైర్మన్ శ్రీ తోటరామస్వామి అధ్యక్షతన సన్మానం జరుగుతుంది

రాష్ట్ర పౌరక సంఘం ఆధ్వర్యంలో ఈ సన్మానం జరుగనున్నది మహారాష్ట్ర విధాన పరిషత్ సభ్యుడు శ్రీ లింగన్న పూజారీకూడా ఇదే సందర్భంలో సన్మానం జరుగుతుంది మంత్రులు శ్రీ అంజయ్య, మదన్‌మోహన్ పార్లమెంట్ సభ్యుడు శ్రీ జలీకారన్ ఈ సభలో పాల్గొంటారు

జనవాక్యం

పాఠ్యపుస్తకాల సులభ పంపిణీకి సూచనలు

ఆర్యా!

జాతీయం చేయబడిన పాఠ్యపుస్తకాల అమ్మకానికి ఏజెంటుగా నియమింపబడే ప్రతి పుస్తక విక్రేత 500 రూపాయల దరావతు కట్టాలనే ఒక నిబంధనను ప్రభుత్వము కొత్తగా తెచ్చివేస్తోంది.

పూర్వ పద్ధతిలో ముందుగా చెల్లించిన తర్వాతనే పుస్తకములు యివ్వబడునేవి అనుసరిస్తున్న పద్ధతి అర్థరు అచ్చిన పుస్తకములన్నీ సప్లయి చేయకపోవటం వల్ల సంవత్సరము పొడవునా పుస్తక విక్రేత పెక్కము ప్రభుత్వముపద్ద ఎంతో కొంత మిగిలే ఉంటున్నది

ఈ పరిస్థితులలో దరావతు కట్టవలసిన అవసరంగాని దానివల్ల ప్రయోజనంగాని ఏమీలేదు యీ కొత్త నిబంధనవల్ల అనేక మంది పుస్తక విక్రేతలకు ఏజెన్సీ తీసుకోవడం అర్థకంగా కష్ట సాధ్యమౌతుంది. ప్రతిగా గ్రామీణ ప్రాంతాలలోను చిన్న చిన్న పట్టణాలలోను అప్పటికే ఇతర సమస్యలవల్ల అంతంత మాత్రంగా ఉన్న పాఠ్య గ్రంథాల సరఫరా మరింత అధ్వాన్న పరిస్థితికి దిగజారే ప్రమాదం ఉంది. అందువల్ల పాఠ్య పుస్తకాలకోసం విద్యార్థులు మరింత ఎక్కువగా ఇబ్బందులకు లోనౌతారు ఈ అవగాహనతోనే దరావతు నిబంధన హానికరమైనదని పుస్తక విక్రేతలు అభిప్రాయ పడుతున్నారు. యీ నిబంధనను ఉపసంహరించుకోవలసిన ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశారు కాని కాబట్టి ప్రభుత్వం పెడచెవిని పెడతోంది. త్వరలోనే పాఠశాలలు తెరవబోతున్నారు. కాబట్టి యీ లోపుగానే పుస్తక విక్రేతలు, ప్రజలు కానక సమస్యలు తొలగ తీసుకొని పుస్తక సరఫరా విధానాన్ని ప్రభుత్వం సక్రమమైన పద్ధతిలో జరపాలని ఆందోళన చేయగోరుతున్నాం

ప్రస్తుతం రాష్ట్రంలోని 7 ప్రాంతీయ డిపోలనుంచి మాత్రమే అన్ని పాఠ్యాంశాలు పుస్తకాల సరఫరా కావలసివస్తోంది. అంతే కాక పాఠ్య పుస్తకాలన్నీ పాఠశాలలు తెరచే సమయానికి సిద్ధంగా ఉండవు. లేదు అందువల్ల మారుమూల ప్రాంతాల నుండి అనేక సార్లు వచ్చి డిపోలనుండి పుస్తకాలు తెచ్చుకోవడం కష్టసాధ్యమౌతుంది ప్రభుత్వం మిచ్చే కమీషన్ దాదాపు దర్బారులో రకాలా ఖర్చులకే సరిపోతోంది

జాతీయ పాఠ్య గ్రంథాల సంస్థను పంపిణీ కోసం మేము యీ కింది చర్యలు తక్షణం తీసుకోవాలని కోరుతున్నాం

1 ప్రతి జిల్లాకు ఒక ప్రాంతీయ డిపో తెరవాలి
2 కమీషనును కనీసం 15 శాతమువరకు పెంచాలి
3 పాఠశాలలు తెరవకి సమయానికి అన్ని పాఠ్య పుస్తకాలు డిపోలో కొరికోళ్ళకు సిద్ధంగా ఉండాలి
4 దరావతు నిబంధననువెంటనే ఉపసంహరించాలి
5 మార్పులతో పుస్తకములలిపు ఒక నిర్దిష్ట సమయము దుగా ప్రకటించాలి లేదా పాత పుస్తకములు తీసుకొని కొత్త పుస్తకముల మార్చుకోవాలి

(ఎ. రామమోహనరావు)
అధ్యాపకుడు
పుస్తక విక్రేతల సంఘం
విజయవాడ

* * *

వెల్మల రోడుకు మరమ్మతు అవసరం

ఆర్యా,

నిజామాబాద్ నుండి మానికభండార్ వీధుగా వందిపేట వెళ్లే రోడ్డును వెల్మల గ్రామానికి కలిసే లింకు రోడ్డు పూర్తిగా దెబ్బతిపోయి రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉన్నది ఈ రోడు వెల్మల గ్రామానికి కాక వడ్డెర గ్రామాలు పెక్కింటికి ముఖ్యమార్గంగా ఉన్నది. ఆర్ టి సి బస్సులు కూడా వస్తుంటాయి దీనిని మరమ్మత్తు చేయించవలసినదిగా కోరుతున్నాము

రెండవది మా గ్రామంలోని సబ్ సెంటర్‌లో ఆయాను ఇదివరకే నియమించారు కాని ఆమె ఇప్పటికీ విధులకు హాజరుకాలేదు ఇదివరకు పనిచేసిన స్త్రీకు చాలా ఇబ్బందిగా ఉన్నది ఈ విషయంలో అధికారులు వెంటనే చర్యతీసుకోవాలని కోరుతున్నాము.

వెల్మల

ఆర్. రాజారెడ్డి

పాత్రికేయ మాఫియాలు సమాచార సంఘాలకు అప్పగించాలని విజ్ఞప్తి

వరంగల్, మే 17

అక్రమాలు మాఫియాలను వేళ్లవేసే వద్దని వెంటనే విరమించి ఈ వ్యాపారాన్ని సమాచార సంఘాలకు అప్పగించాలని వరంగల్ జిల్లా గొడుల సమావేశంలోమోదించిన తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు

బీదవారు మరింతబీదవారవుతున్నారు కావడానికి సంపన్నుడు మరింత సంపన్నుడు కావడానికే ఈ అక్రమాలు జరుగుతున్నాయని పత్రికా తోడ్పడుతున్నదని ఈహామాల వద్దతి సోవలిను వ్యతిరేకపర్చ అనీ సమ సమాజ నిర్మాణానికి ఇది గొడ్డలిపెట్టు అనీ ఈ తీర్మానంలో విమర్శించారు

గీత కార్మికులకోసమని ప్రభుత్వం నిర్ణయించిన పెంచాలను అమలుచేయడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేసారు యజమానులు దీనిని పాటించడంలేదని ఈ తీర్మానంలో పేర్కొని చేసారు

గీత కార్మికులు కాటివెట్టు ఎక్కుతూ సమాదవాతు కిందపడినప్పుడు పక్షం లాంగులయితే వారికి ఆర్థిక సహాయం చేయడానికి సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలనికూడా ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేసారు.

ఈ సమావేశానికి శ్రీ కె కొర్లకాశీనాథం అధ్యక్షత వహించారు.

విద్యుత్ కాంగ్ దాడి

(వి పి తివారీ)

పెక్ లేనివి, గట్టుపక్కలైనా మంటుకుగ్గ లేదు

ఏడుగురు అమెరికన్ విమానికులుమరణించారు మరో ఇద్దరు గాయపడ్డారు

అలాగే సైగాన్‌లోని ఒక ఆయుధాల గిడంగినికూడా కమ్యూనిస్టు బలాలు దగ్ధం చేశాయని.

ఉత్తర వియత్నామ్‌పై వైమానికదళాలు సాగించడంతో విక్షిప్తనై ప్రభుత్వం గైకొంటున్న సైనిక చర్యలను గురించి దక్షిణ వియత్నామ్ అధ్యక్షుడు థియూతో అమెరికా ఉపాధ్యక్షుడు అగ్న్యూ నేడు సైగాన్‌లో చర్చలు జరిపారు

యుద్ధ వ్యతిరేక ప్రదర్శన జరపిన మతాధికారుల అరెస్టు

వాషింగ్టన్:- వియత్నామ్‌పై అమెరికా యుద్ధానికి వ్యతిరేకంగా నేడిక్కడి వద్ద ప్రదర్శన జరపిన 125 మంది క్రైస్తవ మత పరాధికులను పోలీసులు అరెస్టు చేశారు

భూసంస్కరణలపై రాజ్యసభలో భిన్నాభిప్రాయాలు

న్యూఢిల్లీ మే 17 (యు ఎన్ ఐ, పి టి ఐ)

భూసంస్కరణలపైన, రాష్ట్రాలకు ఇతర అధికారాలు కల్పించాలనే దానిపైన ప్రధాన వివిధ భిన్నాభిప్రాయాలు నేడు రాజ్యసభలో వ్యక్తమైనాయి

భూ కమతాలపై గరిష్ఠ పరిమితిని కనీస స్థాయికి తగ్గించాలని కొంత మంది సూచించగా ఆర్థికంగా గిట్టుబాటయ్యేతిలో భూసంస్కరణలు అమలు పరచాలని ఒక సభ్యుడు కోరారు

రాష్ట్రాలకు ఇతరాధికారాలు కాకాలని కొంత మంది కోరగా, రాష్ట్రాలమధ్య వ్యత్యాసాలు పెరుగుతాయి కాబట్టి అది పనికిరాదని ఒక సభ్యుడు వాదించారు

